ఆంధ్రజ్యోతి

**Friday, August 27th, 2010**

# నా భూమి నా బాధ్యత




పరిసరాలను కాపాడుకుందామని ఎన్‌సిసి విద్యార్థులు గురువారం ప్రతిన పూనారు. జైన్ యూనివర్సిటీ జయనగర్‌లో ఇందుకు ఒక వేదికను కల్పించింది. నా భూమి నా బాధ్యత. అనే నినాదంతో ప్రపంచ పరిసర దినోత్సవాన్ని అర్థవంతంగా జరిపారు. కర్ణాటక బెంగుళూరు 9వ బెటాలియన్‌కు చెందిన ఎన్‌సిసి కమాండర్ కల్నల్ జి.పి.అశోక్ గుహా, కల్నల్ నీలేష్ కాలియా స్వయంగా మొక్కలను నాటి విద్యార్థుల్లో చైతన్యం రేకెత్తించారు. పరిసరాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కమాండర్ అలోక్ గుహా పిలుపునిచ్చారు. జయనగర్‌జైన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.టి.వెంకటేష్‌తో పాటు వెయ్యి మందికిపైగా ఎన్‌సిసి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కళాశాలల్లో విస్తృతంగా మొక్కలు నాటారు. **– ఆన్‌లైన్, బెంగుళూరు**